# ఉద్యమాల గడ్డపై.. గులాబీ జెండా




కాంగ్రెస్ సర్పంచ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్, పార్టీలో చేరిన మహిళలతో హరిప్రియ (ఫైల్)

**- శాసించే స్థాయికి ఎదిగిన బీఆర్ఎస్**
**- 56 వేల సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ**

ఇల్లెందు, నవంబర్ 23: ఇల్లెందు నియోజకవర్గం ఉద్యమాలకు ఊపిరిలూదింది. ఒక నాడు భూమి, భుక్తి, విముక్తి కోసం దశాబ్దాలుగా పోరుకొనసాగింది. కమ్యూనిస్టులు, నక్సలైట్ పార్టీలు ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేశారు. నియోజకవర్గంలో ఆందోళనలు కొనసాగాయి. తెలంగాణలో సుధీర్ఘంగా 15 ఏళ్లు హింసకు తావు లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమం జరిగింది. ప్రపంచంలో జరిగిన అనేక ఉద్యమాల్లో రక్తపుటేరులు పారాయి. కానీ అందుకు భిన్నంగా తెలంగాణ ఉద్యమాన్ని కొనసాగించి కేసీఆర్ కొత్త చరిత్రను లిఖించారు. సువర్ణాధ్యాయానికి నాంది పలికారు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్ లైన్‌తో జరిగిన అహింసాయుత పోరులో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారంతో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ రూ.3002 కోట్లతో నియోజకవర్గంలో పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేపట్టారు. నియోజకవర్గానికి ఇంత పెద్ద ఎత్తున నిధులు విడుదల కావడం ఇదే ప్రథమం. చరిత్ర కూడా.

**ఆమె ఒక సైన్యంగా..**

సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్న నియోజకవర్గంలో బీఆర్ఎస్ తన ఎదుగుదలకు పునాదులు వేసుకుంటూ ఉద్యమాల గడ్డపై ఉరుముతున్నది. 2018లో ఎమ్మెల్యేగా ఎన్నికైన హరిప్రియ అనంతరం జరిగిన అన్ని ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలను మట్టి కరిపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకే ఒక మహిళా ఎమ్మెల్యే అయిన హరిప్రియ ముందు అనేక సవాళ్లు ఎదురవుతున్నా ధైర్యంతో ముందుకు సాగుతున్నారు. అనేక అవమానాలు, అడ్డంకులు. వాటన్నీటిని దాటుకుంటూ కేసీఆర్ మార్గనిర్దేశంలో కదులుతూ పార్టీకి జవజీవాలు నింపుతున్నారు. ఆమే ఒక సైన్యంగా తనదైన శైలిలో పార్టీ నాయకత్వానికి దిశ నిర్దేశం చేస్తూ కార్యకర్తలను పెద్ద ఎత్తున సమీకరించింది. అన్ని ఎన్నికలను సవాలుగా తీసుకొని ప్రజా ప్రతినిధులను గెలిపించుకున్నారు. అన్ని తానై నియోజకవర్గంలో తెలంగాణ తెగువ గల ఒక సైన్యాన్ని తయారు చేసుకున్నారు.

**శాసించే స్థాయికి ఎదిగిన బీఆర్ఎస్**

ఏజెన్సీలో నామ మాత్రంగా ఉన్న బీఆర్ఎస్ ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయికి చేరుకున్నది. 72.54 శాతం ప్రజా ప్రతినిధులను కలిగిన ఏకైక పార్టీగా ఎదిగేందుకు ఎమ్మెల్యే చేసిన కృషి మరువలేనిది. నియోజకవర్గంలోని 56 వేల సభ్యత్వం కలిగిన ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### స్వార్థపరులకు వ్యతిరేకంగా ప్రజలున్నారు



కొంత మంది స్వార్థ పనులు ఐదేళ్లు పార్టీ ద్వారా లబ్ధి పొంది తీరా ఎన్నికల సమయంలో పార్టీ మారారు. స్వార్థపరులను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కేవలం వ్యక్తిగత లాభం కోసం మాత్రమే పార్టీ మారారు. వారిని ప్రజలు విశ్వసించడంలేదు. రానున్న రోజుల్లో పశ్చాత్తాపపడక తప్పదు.పార్టీలో చేరిన నాటి నుంచి బీఆర్ఎస్ బలోపేతానికి ముందుగా ప్రాధాన్యత నిచ్చాను. పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. ఆ దిశగా వెళ్ళాను. నియోజకవర్గంలో 56వేల మంది బీఆర్ఎస్ సైనికులు ఉన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా పార్టీ వెనుకే ఉన్నారు.

**- ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్**

### అభివృద్ధి చేసిన వారిని ప్రజలు వదులుకోరు



అధిక సంఖ్యలో సభ్యత్వం కలిగిన పార్టీ ఈ ప్రాంతలో ఏది లేదు. ప్రజలకు ఒక మాట ఇచ్చారంటే అది నెరవేర్చే వరకూ పార్టీ అధినాయకత్వం విశ్రమంచదు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్తలు, నాయకులను కంటికి రెప్పటా కాపాడుకుంటున్నా రు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ఎమ్మెల్యే హరిప్రియకు దక్కుతుంది. అభివృద్ధి చేసిన వారిని ఎవరూ వదులుకోరు.

**- మడత వెంకట్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్**

### అధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్న జనం



ఎమ్మెల్యే హరిప్రియ సమక్షంలో వందల మంది ప్రజలు, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. పార్టీ అధినేత కేసీఆర్, ఎమ్మెల్యే చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులవుతు పార్టీలో చేరుతున్నారు. 56వేల పార్టీ సభ్యత్వం ఉన్న బీఆర్ఎస్ ఒక క్రమ శిక్షణ, నిబద్ధత కలిగిన పార్టీ. అందుకే ప్రజలు రెండుసార్లు అండగా ఉంటున్నారు. ఈ సారి కూడా ఆశీర్వదిస్తారు.

**- శీలం రమేశ్, పార్టీ మండల అధ్యక్షుడు**


**This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll**

**Format C-1**

*(for Candidate to publish in Newspapers, TV)*

**Declaration about criminal cases**

(As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **RAMBAI ALIAS HARIPRIYA BANOTH**
H.No. 2-21, Dasuthanda (Vi), Tekulapally (M), Bhadradri Kothagudem Dist - 507123.

Name of Political Party : **BHARATHA RASHTRA SAMITHI**

*(Independent candidates should write "Independent" here)*

Name of Election : **TSLA - 2023**

Name of Constituency : **111 - YELLANDU (ST)**

I, **RAMBAI ALIAS HARIPRIYA BANOTH** (name of candidate), a candidate for the abovementioned election declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| NILL | NILL | NILL | NILL | NILL |

(B) Details about cases of conviction for criminal offences

| | | | | |
|---|---|---|---|---|
| NILL | NILL | NILL | NILL | NILL |

In the case of election to Council of States or election to Legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.


# ఓటు అడిగే హక్కు తనకే ఉంది

**బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ**

ఇల్లెందు రూరల్, నవంబర్ 23: ప్రజలకు సంక్షేమం, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వారికే ఓటు అడిగే హక్కు ఉందని, ఎన్నికల్లో గెలిచేది, నిలిచేది బీఆర్ఎస్సేనని బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. గురువారం మండలంలోని కొమ్ముగూడెం, పాత పూసపల్లి గ్రామాల్లోని 250 కుటుంబాలు ఆమె సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందిస్తున్న పాలనను దేశం మొత్తం కొనియాడుతుందన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజాసంక్షేమం గురించి ఆలోచించిన ఏకైక సీఎం మన కేసీఆర్ అన్నారు. ప్రత్యర్థులు ఎన్ని అవాకులు చెవాకులు పేలినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణను నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీబీజీకేఎస్ నాయకుడు రంగనాథ్, హరిసింగ్‌నాయక్, తోట్ల, మండల ప్రధాన కార్యదర్శి రేణుక, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, ఘాజీ పాల్గొన్నారు.



ఇల్లెందు రూరల్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న దిండిగాల రాజేందర్, బానోత్ హరిసింగ్ నాక్

**కేసీఆర్ పాలనే పారదర్శకతకు నిదర్శనం**
**- ఎంపీ వద్దిరాజు**

ఇల్లెందు రూరల్, నవంబర్ 23: ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలిస్తున్న పాలన పారదర్శతకు నిదర్శమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. గురువారం జేకే కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు వట్టికూటి ప్రసాద్ ఎంపీ రవిచంద్ర సమక్షంలో పార్టీలో చేరారు. ఎంపీ మాట్లాడుతూ ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో అగ్రగామిగా ఉందన్నారు. ప్రజాసంక్షేమ పాలన కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ప్రలోభాలకు లొంగకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, సర్పంచ్ భూక్యా నందు నాయక్, నాయకులు వాంకుడోత్ మల్సూర్, గుగులోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో..**

టేకులపల్లి, నవంబర్ 23: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియా నాయక్ గెలుపు కోసం గురువారం మండలంలోని బొమ్మనపల్లి, బోడు, కొప్పురాయి, ఒడ్డుగూడెం, రాజారాం తండి, లక్ష్మీపురం, సీతారాంపురం స్టేజీ, సులానగర్ గ్రామాల్లో నాయకులు, మహిళాసంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఈవీఎంలు చూపిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, మహిళా నాయకురాలు ఆమెడ రేణుక, స్వప్న తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు రూరల్: పార్టీలో చేరిన వారితో ఎంపీ వద్దిరాజు, టేకులపల్లి: కారుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు